నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

ఆదివారం 1 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 1, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12


# సీజనల్ వ్యాధులపై యుద్ధం

## జిల్లా యంత్రాంగం అప్రమత్తం



ఆలేరు మండలంలోని శారాజీపేటలో జ్వర సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

- వ్యాధులు వ్యాప్తి చెందకుండా యాక్షన్ ప్లాన్
- 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌లు
- ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు
- జిల్లావ్యాప్తంగా ఫీవర్ సర్వే ప్రారంభం
- ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు
- ఒక్క కేసును గుర్తించినా చుట్టూ 50 ఇండ్లలో పరీక్షలు
- ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు.. మందులు
- పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన
- శాఖల సమన్వయంతో ముందుకు

6లో..



సీజనల్ వ్యాధులపై అధికార యంత్రాంగం అలెర్ట్ అయ్యింది. వ్యాధులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ కార్యాచరణ రూపొందించింది. కేసులు పెరుగకముందే ఆదిలోనే కట్టడి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. జిల్లా, పీహెచ్‌సీ స్థాయిల్లో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. అధికారులతో ప్రత్యేకంగా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేసింది. వ్యాధి నిర్ధారణకు అవసరమైన కిట్లు, మందులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచింది. వైద్యారోగ్య శాఖ అధికారులు, పారామెడికల్ సిబ్బంది కచ్చితంగా హెడ్‌క్వార్టర్లలోనే ఉండాలని ఆదేశాలు జారీ చేయడంతోపాటు సెలవులను రద్దు చేసింది. శనివారం జిల్లావ్యాప్తంగా ఫీవర్ సర్వేను ప్రారంభించింది. పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఏదైనా ఇంట్లో డెంగీ, మలేరియా వంటి తీవ్రమైన కేసులు నమోదైతే ఆ ఇంటితోపాటు చుట్టుపక్కల 50 ఇండ్లలోనూ సర్వే చేపట్టనున్నారు. పాజిటివ్‌గా తేలిన వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించనున్నారు. మరోవైపు గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వైద్యారోగ్య, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి.కాగా, అన్ని జ్వరాలు డెంగీ, మలేరియా కాదని.. ప్రజలు ఆందోళన చెందవద్దని వైద్యులు సూచిస్తున్నారు.

*– యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ)*

# మంత్రి కేటీఆర్ పర్యటనకు చకచకా ఏర్పాట్లు

**రేపు నల్లగొండ, సూర్యాపేటలో మంత్రి కేటీఆర్ పర్యటన**



నల్లగొండలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐటీ హబ్

5లో..

- మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఐటీ హబ్‌లు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- కోట్లాది రూపాయల పనులకు శంకుస్థాపన
- ఎన్‌జీ కాలేజీలో ప్రగతి నివేదన సభ
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- పర్యటన, సభను విజయవంతం చేయాలని పిలుపు



ఐటీ హబ్ లోపలి క్యాబిన్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం నల్లగొండ, సూర్యాపేట జిల్లా కేంద్రాల పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం, బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశాయి. ఎన్నికల హామీలో భాగంగా నల్లగొండను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.1,200 కోట్లతో జిల్లా కేంద్రం రూపురేఖలు మార్చేశారు. ఆ అభివృద్ధి పనుల్లో ఇప్పటికే కొన్ని అందుబాటులోకి రాగా, మిగతా వాటిని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. మరో 912కోట్ల రూపాయల పనులకు శంకుస్థాన చేయనున్నారు. స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ కొలువులు అందించేందుకు నల్లగొండ, సూర్యాపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటీ హబ్‌లను ప్రారంభించనున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూ.577.77 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఇమాంపేట సమీపంలో రూ.20 కోట్లతో నిర్మించిన 384 డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించనున్నారు. నల్లగొండ ఎన్‌జీ కాలేజీ మైదానంలో బీఆర్ఎస్ ప్రగతి నివేదన సభకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

*– సూర్యాపేట, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ)/నీలగిరి*



మోటకొండూర్‌లో లబ్ధిదారుకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# అర్హులందరికీ ఇండ్లు

- గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ
- సీఎం కేసీఆర్ పాలనలో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు
- కాంగ్రెస్, బీజేపీ ఝూటా మాటలు నమ్మొద్దు
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- మోటకొండూర్‌లో 304 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీ

2లో..

# బీఆర్ఎస్ పాలనలోనే చేనేతకు పూర్వ వైభవం

- నేత కార్మికుల కుటుంబాలకు అండగా సీఎం కేసీఆర్
- పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు ప్రారంభోత్సవానికి సన్నాహాలు
- సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

3లో..



పోచంపల్లిలో చేనేత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి